అక్షర టైమ్
www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# భారతీయ జనతా పార్టీ బలోపేత దిశగా దూసుకుపోతోంది

**ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, 30 మంది యువకులు బీజేపీ లో చేరిక**





**గుంతకల్లు, నవంబర్ 05.అక్షర టైమ్స్ :** అనంతపురం జిల్లా,గుంతకల్లు పట్టణం లోని న్యూ టౌన్ ప్రాంతంలో పట్టణ అధ్యక్షుడు వాసం రవిబాబు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి బిజేపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలమైన శక్తిగా ఎదగాలి. పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడే కార్యకర్తను గుర్తించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ. క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది," అన్నారు.కార్యకర్తలే పార్టీ బలం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ సూచిస్తూ, మండల కమిటీలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాలు సమర్థవంతంగా నిర్మించుకోవాలని సూచించారు.ప్రతి కార్యకర్త 'ఆత్మనిర్భర్ భారత్', 'స్వదేశీ వస్తువులు - స్వదేశీ విధానం' అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు."ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా పార్టీ అండగా నిలు స్తుంది. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ బాధ్యతలు, నామినేట్ పోస్టులు, స్థానిక సంస్థలలో అవకాశాలు కల్పిస్తాం," అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుమారు 30 మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సమావేశంలో పాల్గొన్నవారు బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు, న్యూ టౌన్ అధ్యక్షుడు వాసం రవిబాబు, గుంతకల్ రూరల్ అధ్యక్షుడు అశోక్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి, మండల ఇన్‌చార్జ్ కవితా శర్మ, నాయకులు హరిహరనాథ్, బండారు కృష్ణమూర్తి, కొలిమి శేఖన్న, రంగన్న, రామాచారి, పురంధర్, మాజీ ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గుర్రం సూర్యనారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఎం. మహేష్, పట్టణ నాయకులు జి. కృష్ణమూర్తి, పద్మావతి, కళావతి, లావణ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా మరియు శ్రీ సత్యసాయి జిల్లా ప్రభుత్వ ఖాజీల సమావేశం

- నిఖా పవిత్రతను కాపాడుకుందాం
- ప్రభుత్వ ఖాజీ ల సమావేశంలో ముఖ్య సందేశం..
- మన నిఖా పవిత్రంగా ఉంచుదాం
- అల్లాహ్ కృపను మన జీవితాల్లో నిలుపుదాం..





**గుంతకల్లు,నవంబర్ 05.అక్షర టైమ్స్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో ప్రభుత్వ ఖాజీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ప్రభుత్వ ఖాజీల సమావేశం మన సమాజంలో ఒకప్పుడు పెండ్లి అంటే ‌ పవిత్రమైన నిఖా, ఆధ్యాత్మిక బంధం, అల్లాహ్ సాక్షిగా జరిగే ఒక శుభ క్షణం.కానీ నేటి కాలంలో, మనం ఆ పవిత్రతను మర్చిపోతున్నాం.సినిమా షూటింగ్‌లా పెండ్లి వేడుకలు, ఫోటో సెషన్‌లతో నిఖా సౌందర్యం క్రమంగా కనుమరుగవుతోంది.ప్రభుత్వ ఖాజీ ల సమావేశంలో చెప్పినట్లుగా ‌"ఇస్లామీయ పద్ధతిలో నిఖా జరగాలి. మీరు నిర్ణయించిన సమయానికే, సాంప్రదాయ పద్ధతిలో నిఖా పూర్తయ్యేలా నిర్ణయాలు తీసుకుంటాం. ఫ్యాషన్ పెళ్లిళ్లకు దూరంగా, మన సంప్రదాయానికి దగ్గరగా ఉండాలి."ఇస్లామిక్ విధానం ప్రకారం నిఖా జరిగిన తర్వాతే పెండ్లికుమారుడు మొదటిసారి పెండ్లికూతురిని చూడటం ఒక పవిత్ర ఆచారం.కానీ ఇప్పుడు మనం అదే క్షణాన్ని వీడియోలతో, ఫోటో షూట్‌లతో ముందుగానే ప్రదర్శనగా మారుస్తున్నాం.ఇది మన సమాజానికి మంచిది కాదు, మన శ్రేయస్సుకు కూడా కాదు.ఒక నిఖా సమయములో కెమెరాలు, వీడియోలు తీసే వారి వలన బంధువులు, మిత్రులు ఆ పవిత్ర క్షణాన్ని చూడలేకపోతున్నారు.వారు సాక్షులుగా నిలవాల్సిన వేళలో ‌ కెమెరాల వెనుక కనిపించకుండా పోతున్నారు.ఇది మనకు ఆలోచించదగ్గ విషయం.ఫోటోలు, వీడియోలు తాత్కాలిక తృప్తి ఇస్తాయి కానీ, అల్లాహ్ కృపను దూరం చేస్తాయి.పెండ్లి అనేది ఒక ప్రదర్శన కాదు ‌ అది ఒక దైవ బంధం, ఒక ఆత్మీయ నిబంధన.మన పెద్దలు చెప్పినట్లుగా "నిఖా పవిత్రంగా జరగాలి, ఆచారాలతో ఉండాలి, ప్రదర్శనలతో కాదు అని అందరు ఈ పద్ధతులను విడిచి ఇస్లామీయ విలువలతో కూడిన నిజమైన నిఖాలను జరుపుకుందాం అన్నారు.అప్పుడు మాత్రమే మన జీవితాల్లో అల్లాహ్ కృప ప్రవహిస్తుంది,మన పెండ్లిళ్లు నిజమైన అర్థంలో పవిత్రం, సఫలం, దైవానుగ్రహం పొందినవిగా మారుతాయి. ఫోటోలు, వీడియోలు తాత్కాలిక తృప్తి ఇవ్వొచ్చు కానీ అల్లాహ్ కృపకు దూరం చేస్తాయి," అని సమావేశంలో పేర్కొన్నారు."ఇది ఎవరిని విమర్శించే ఉద్దేశంతో చెప్పడం కాదు.ఇది మన ముస్లింల ఆచారాలు, సాంప్రదాయాలు, విలువలను కాపాడుకునే ప్రయత్నం మాత్రమే.మన పిల్లల, మన సమాజ భవిష్యత్తు కోసం అందరం ఏకభవించి ఈ పద్ధతులను పునరుద్ధరించాలి," అని ఖాజీ లు విజ్ఞప్తి చేశారు.వారు చివరగా అన్నారు.మన సాంప్రదాయం మన గౌరవం,మన నిఖా మన విశ్వాసం,మన విధానం మన భవిష్యత్తు అని తెలిపారు.రాబోయే తరాలకు ఇది ఒక గొప్ప సందేశంగా నిలవాలని ప్రతి ముస్లిం కుటుంబం సాంప్రదాయ నిఖా విధానాన్నే అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఖాజీ లు,ఖాజీ అబ్దుర్ రజల్ పీర్ సాబ్ గుంతకల్ మండల్ ఖాజీ అబ్దుస్ సత్తార్ సాబ్ లతీఫీ,గుంతకల్,ఖాజీ గులాం రసూల్ సాబ్ రాప్తాడు,ఖాజీ సైపుల్లా సిరాజీ సాబ్, రాయదుర్గ్,ఖాజీ అబ్దుల్ హై సాబ్, గుత్తి,ఖాజీ ముల్లా మహమ్మద్,జైద్సాబ్‌జి, అనంతపురం,ఖాజీ చాంద్ బాషా సాబ్, వజ్రకరూర్,ఖాజీ అబ్దుల్ అజీమ్ సాబ్, ఉరువకొండ,ఖాజీ నాసిర్ బాషా సాబ్ ,చతుర్,ఖాజీ ఫజ్లూర్ రెహమాన్ సాహెబ్, పామిడి,ఖాజీ అబ్దుల్ మాలిక్ సాబ్ హిందూపూర్,ఖాజీ అబ్దుల్ ఖయ్యూమ్ సాబ్ , కొత్తచెరువు వారు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో మన డబ్బులు - మన అకౌంట్ లెక్కలు

**ఈ-నారీలకు ,వివోఏలకు శిక్షణ కార్యక్రమం**





**కణేకల్,నవంబర్05.అక్షర టైమ్స్ :** కణేకల్ మండల సమాఖ్యలో ఈ-నారీలకు వివోఏలకు మరియు సంఘ సభ్యులకు మన డబ్బులు మన లెక్కలు అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కార్యదర్శి ఆధ్వర్యంలో ఏపీఎం ఆంజనేయులు నిర్వహించారు .మహిళా సంఘాలకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు నిరంతరం సభ్యుల పర్యవేక్షణలోనే జరగాలని ప్రతినెల జరిగిన లావాదేవీలను సంఘ సభ్యులు నేరుగా తెలుసుకునేలా యాప్ రూపొందించారని హాజరైన వారికి తెలియజేయడం జరిగింది ప్రస్తుతం కనేకల్ మండలంలో 15 గ్రామైక్య సంఘాలను ఎంపిక చేయడం జరిగింది. ఈ 15 గ్రామైఖ్య సంఘాలలో ఉన్న మహిళా సంఘాల సభ్యుల వివరాలు 100 శాతం పూర్తయి ఉండాలి. అని సభ్యుల ఫేషియల్ గుర్తింపు జరగాలి పుస్తకాలు పూర్తిస్థాయిలో రాసి ఉండాలి అని అక్టోబర్ నెల వరకు సమావేశాలు సక్రమంగా నిర్వహించి ఉండాలి మొబైల్ బుక్ కీపింగ్ 2.%యా%ద్వారా నమోదు చేసి ఉండాలి.సమావేశం నిర్వహించి సభ్యులందరూ హాజరయ్యేలా చూడాలి ఈ కార్యక్రమాన్ని వరుసగా అన్ని సంఘాలకు వ్యాప్తి చెందేలా అవగాహన కల్పించాలని హాజరైన ఈ నారీలకువీఓఏలకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా మన డబ్బులు మన లెక్కలు ఫార్మాట్స్ ను గురించి వివరించడం జరిగింది ప్రతి నెల జరుగు సంఘం యొక్క లావాదేవీలు సభ్యులకు సమావేశంలో వివరించాలని సంఘంలో ఉన్న ఐదు రకాల అప్పులను అదేవిధంగా చెల్లించిన పొదుపులను సంఘ సభ్యులకు తెలియజేయాలని ట్రైనింగ్లో వివరించడం జరిగింది సంఘంలో ఉన్న ఐదు రకాల అప్పులు అంతర్గత అప్పు బ్యాంకు అప్పు స్త్రీ నిధి సీడ్ క్యాపిటల్ అప్పు ఉన్నతి అప్పు సిఐఎఫ్ లేదా వివో నుండి తీసుకున్న అప్పు వివరాలు నమోదు చేయాలి కొత్త అప్పులు ఏమైనా ఉంటే వాటిని కూడా ఆన్లైన్లో నమోదు చేయాలని చెప్పారు .అంతేకాకుండా సంఘం సభ్యులు ఆర్థిక లావాదేవీలను పదిమంది కూడా తెలుసుకునేలా చర్యలు తీసుకోవాలని.పూర్తిగా ఈ-నారీల బాధ్యతని వివోఏలు చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉన్న ఈ -నారీలు అందరికీ కూడా ఆండ్రాయిడ్ మొబైల్ ఉండాలని . ఫార్మేట్స్ కూడా వారికి ఇచ్చారు. మండలములోని అన్నీ సంఘాలు మన డబ్బులు మన లెక్కలు అనే అంశంపై స్థానికంగా ఉన్న అధికారులు అందరికీ తెలియజేయాలని సూచన చేయడం జరిగింది ఇందులో సభ్యుల యొక్క అప్పుల వివరాలు ప్రతిరోజు ప్రతినెల చూసుకునే వెసులుబాటు ఉంది . ఈ -నారీలు ఖచ్చితమైన వివరాలు నమోదు చేసి మహిళా సంఘాలు విజయవంతంగా నడిచేలా చర్యలు తీసుకోవాలి అని తదనంతరం మన డబ్బులు మన లెక్కలు యాప్ గురించి వివరించారు. శిక్షణ కార్యక్రమంలో 15 గ్రామీక సంఘాల వివోఏలు, సీసీ గోవింద్, హెన్నూర్ స్వామి ఎర్రిస్వామి చంద్రశేఖర్ తిప్పేస్వామి, తిమ్మారెడ్డితో పాటు ఏపిఎం ఆంజనేయులు మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు వనజమ్మ నూర్జహా, అకౌంటెంట్ ఎర్రమ్మ, ఏ పి ఎం పాల్గొన్నారు.

# రైతుల దీర్ఘకాల సమస్యకు పరిష్కారం - పీఏబీఆర్ డ్యామ్ గేట్ల మరమ్మత్తులు త్వరలో ప్రారంభం

- మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో పిఎబిఆర్ డ్యామ్ కుడి కాలవ గేట్ల మరమ్మత్తులకు రూ 29 లక్షల నిధుల మంజూరు
- రైతుల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ప్రాధాన్యం
- రైతుల జీవనాధారం కాపాడటమే నా బాధ్యత



**ధర్మవరం,నవంబర్05.అక్షర టైమ్స్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా, అనంతపురం జిల్లాలోని పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్ డ్యామ్ కుడి వైపు హెడ్ స్లూయిస్ గేట్ల అత్యవసర మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ.29 లక్షల నిధులు మంజూరు చేసింది.ఈ ఆమోదం రాష్ట్ర ప్రభుత్వ జలవనరుల శాఖ తరఫున595, తేదీ 05.11.2025 ప్రకారం జారీ చేయబడింది. ఈ పరిపాలనా అనుమతితో ప్రభుత్వం నీటి నిల్వ సామర్థ్యాన్ని కాపాడుతూ, సాగునీటిని సమయానికి రైతులకు అందించే దిశగా చర్యలు ప్రారంభించింది.పీఏబీఆర్ డ్యామ్ అనేది ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు మండలాల రైతులకు జీవనాధారం. అయితే గేట్ల లోపాల కారణంగా గత కొన్నేళ్లుగా సాగు నీటి విడుదల ఆలస్యమవుతోంది. ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, వరుసగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అధికారులను పునరావృతంగా ఆదేశిస్తూ, అవసరమైన సాంకేతిక వివరాలను సేకరించి, నిధుల మంజూరుకు వ్యక్తిగతంగా కృషి చేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్‌కు తక్షణ నిధుల విడుదలకు ఆదేశాలు జారీ అయ్యాయి. యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు ప్రారంభమవుతున్నాయి. పనులు పూర్తయిన వెంటనే కుడి కాలవ ద్వారా సాగునీటి విడుదల జరగనుంది. ఈ చర్యలతో వేలాది ఎకరాల పంటలకు నీటి సరఫరా సాధ్యమవుతుందనే ఆశాభావం రైతుల్లో నెలకొంది.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ‌ "పీఏబీఆర్ డ్యామ్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల వ్యవసాయానికి ప్రాణాధారం. గేట్ల సమస్యల వల్ల సాగు నీరు ఆలస్యం కావడం రైతులకు ఇబ్బందికరమైంది. ఈ పరిస్థితి కొనసాగకుండా అత్యవసరంగా చర్యలు తీసుకుని రూ.29 లక్షల నిధులు మంజూరు చేయించాం. పనులు త్వరగా పూర్తి చేసి నీటిని రైతుల పొలాలకు చేరేలా చర్యలు తీసుకుంటాం. రైతుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం,'' అని తెలిపారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలా దర్శనాలతో కిటకిటలాడిన పార్శ్వ స్పటిక లింగేశ్వర స్వామి దేవస్థానం





**ముదిగుబ్బ,నవంబర్05.అక్షర టైమ్స్ :** సత్య సాయి జిల్లా, ముదిగుబ్బ మండల కేంద్రంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ముదిగుబ్బ మండల పరిధిలోని ప్రసిద్ధ పార్శ్వ స్పటిక లింగేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. పౌర్ణమి ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి "ఓం నమఃశివాయ" నామస్మరణతో స్వామి వారి దర్శనం చేసుకున్నారు కార్తీక పౌర్ణమ పర్వదినం కావడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు దీపాలతో, పుష్పాలతో స్వామి వారి నైవేద్యాలు సమర్పిస్తూ భక్తి భావంతో పూజలు నిర్వహించారు.అలాగే ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ప్రత్యేక అభిషేకాలు, రుద్ర హోమం, లింగాభిషేకాలు నిర్వహించారు. పంచామృతాలతో స్వామి వారికి స్నానాలు చేయించి, పుష్పార్చనలు చేశారు. భక్తులు సాయంత్రం సమయంలో దీపాలను వెలిగించి, ప్రదక్షిణలు చేసి కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆలయ పరిసరాలు హరహర మహాదేవ్, ఓం నమఃశివాయ నినాదాలతో మారుమ్రోగాయి.సుదూర ప్రాంతాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు దీపాలతో ఆలయానికి చేరుకొని పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.సాయంత్రం జ్వాలా దర్శనం సమయంలో ఆలయాన్ని రంగురంగుల లైట్లతో అలంకరించడం జరిగింది. దీపాల వెలుగులో ఆలయం ముస్తాబై దివ్యకాంతులా మెరిసింది. భక్తులు జ్వాలా దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిగుబ్బ ప్రాంతీయ భక్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు స్పటిక లింగేశ్వర స్వామి దర్శనం కలగడం ఎంతో పవిత్రమైన క్షణమని పేర్కొన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ‌ కార్తీక మాసంలో దీపదానం, ఉపవాసం, శివనామస్మరణ, జ్యోతి దర్శనం మహా పుణ్యప్రదమని, పాపపరిమోచనం కలిగిస్తుందని తెలిపారు. ఈ వేడుకలో స్థానిక యువకులు సేవా కార్యక్రమాలు నిర్వహించగా, మహిళలు సాంప్రదాయ భజనలు పాడి భక్తి ప్రదర్శించారు. పౌర్ణమి రాత్రి దీపాల వెలుగుతో ప్రకాశించిన పార్శ్వ స్పటిక లింగేశ్వర ఆలయం ఆధ్యాత్మిక కాంతితో కళకళలాడింది.

# మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణ తిమ్మారాజామ్మ తల్లి మృతికి నివాళులు

**నివాళులు అర్పించిన రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి గుంతకల్మరియు**

**అనంతపురం పరిశీలకులు బోయ తిప్పేస్వామి**





**కళ్యాణదుర్గం,నవంబర్05.అక్షర టైమ్స్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండల కేంద్రానికి చెందిన వైయస్సార్ సీపీ నాయకుడు పోస్ట్ రామకృష్ణ తల్లిగారు ఓబుళమ్మ (వయసు 68) నిన్నటి దినం అనారోగ్యంతో మరణించారు ఈ విషయం తెలుసుకున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి (అనంతపురం అర్బన్, గుంతకల్ పరిశీలకులు ) బోయ తిప్పేస్వామి ఈ రోజు పోస్ట్ రామకృష్ణ తల్లి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, దైర్యంగా ఉండండి, పార్టీ మీకు అండగా ఉంటుందని దైర్యం చెప్పారు.నివాళులు అర్పించిన వారిలో మండల కన్వీనర్ రాయుడు ఎంపీపీ సోమనాథ రెడ్డి బూత్ కమిటీ కన్వీనర్ దొడ్లో తిప్పేస్వామి వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప నాయకులు వీరాంజనేయులు మహాబలి వీరభద్ర ట్రైలర్ వన్నూరుస్వామి అదిశేషు రంగనాథ్ శెట్టి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే అమిలినేనికి కృతజ్ఞతలు తెలిపిన కార్యకర్త కుటుంబం

**రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి 5 లక్షల సాయం**



**కళ్యాణ్ దుర్గం,నవంబర్05.అక్షర టైమ్స్ :** అనంతపురం జిల్లా కంబదూరు మండలం వైసీపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ధనుంజయ తొమ్మిది నెలల క్రితం ద్విచక్ర వాహనం ప్రమాదంలో మృతి చెందాడు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటం వలన ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా 5 లక్షల రూపాయలు నామిని అయిన భార్య అనితకు ఇవ్వడం జరిగింది.. తమకు ఆర్థిక సాయం తెలుగుదేశం పార్టీ నుంచి త్వరగా రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కలసి కృతజ్ఞతలు తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న సిఐ యుగంధర్‌కి ఘనసన్మానం





**పామిడి,నవంబర్05.అక్షర టైమ్స్ :** పామిడి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన యుగంధర్ బదిలీపై కర్నూలు జిల్లా వెల్దుర్తికి వెళుతున్న సందర్భంగా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. అలాగే జమేదారుగా విధులు నిర్వహిస్తున్న ఇస్రాయిల్ ను గుంతకల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు ఆయనకు కూడా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు మీసాల రామచంద్రయ్య, లక్ష్మన్న, రంగనాయకులు,ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**శింగనమల,నవంబర్05.అక్షర టైమ్స్ :** నియోజకవర్గ పరిధిలోని పేదలకు క్యాంపు కార్యాలయంలో రూ. 31,49,207 సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు తో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబులపతి, రవీంద్ర,ఆదినారాయణ మల్లికార్జున రెడ్డి,నారాయణస్వామి రాజి, బాలు,తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వృద్ధుడికి ఆహారం,నీరు అందజేసిన మానవత్వం



**పామిడి,నవంబర్05.అక్షర టైమ్స్ :** పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో గుర్తు తెలియని వృద్ధుడు మతిస్థిమితం లేని స్థితిలో తీవ్ర బలహీనతతో నిర్జీవిగా ఉన్న అతనిని గమనించిన స్థానికులు కొండూరు రామాంజినేయులు. ముందుకు వచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వృద్ధునికి నీరు, ఆహారం అందజేసి మానవతా దృక్పథం కనబరిచాడు. వృద్ధుడి ఆరోగ్య పరిస్థితిని గమనించిన వైద్య సిబ్బంది మరింత చికిత్స కోసం తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.ఈ సందర్భంగా వారి సేవాభావానికి స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




**బుక్కరాయసముద్రం,నవంబర్05.అక్షర టైమ్స్ :** నియోజకవర్గ పరిధిలోని పేదలకు క్యాంపు కార్యాలయంలో రూ. 31,49,207 సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు తో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబులపతి, రవీంద్ర,ఆదినారాయణ మల్లికార్జున రెడ్డి,నారాయణస్వామి రాజి, బాలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ధర్మవరం విద్యార్థులు నలుగురు ఎంపిక

**హెడ్మాస్టర్ రామ కిష్టప్ప**



**ధర్మవరం,నవంబర్05.అక్షర టైమ్స్ :** నవంబర్ 4వ తేదీన అనంతపురం న్యూ టౌన్ స్కూల్ లో జరిగిన ఎస్.జి.పి జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు అని హెడ్మాస్టర్ రామ క్రిష్టప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలలో మెరిసిన విద్యార్థులలో బాస్కెట్ బాల్ (అండర్ 17): యేసు రత్నం వేదిక: ఏలూరు,నెట్ బాల్ (అండర్ 14): బాబ్జాన్ ం వేదిక: వెస్ట్ గోదావరి,నెట్ బాల్ (అండర్17): నాగేంద్ర ం వేదిక: విజయవాడ,నెట్ బాల్ (అండర్19): ఆశోక్ ం వేదిక: వెస్ట్ గోదావరి వేదికలలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు వి. నాగేంద్ర ,విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు ఫర్జానా, శ్రీనివాసులు, లలితమ్మ, సునీతమ్మ, రామాంజినేయులు, పద్మావతి, రేష్మ, నాగరాజు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ పాయింట్, ఎఫ్పి షాపులను తనిఖీ చేసిన ఆర్డిఓ మహేష్



**ధర్మవరం,నవంబర్05.అక్షర టైమ్స్ :** పట్టణములోని ఎమ్మెల్సీ పాయింటును పట్టణంలోని ఎఫ్.పి షాపులను ఆకస్మికంగా ఆర్డిఓ మహేష్ తనిఖీ చేశారు. ఇతనికెలో భాగంగా ఆర్డిఓ తో పాటు తహసీల్దార్ సురేష్ బాబు, సి.ఎస్.డి.టి., గ్రామ రెవెన్యూ అధికారులు తో కలిసి ప్రజా పంపిణీ వ్యవస్థ సమర్థవంతమైన అమలును నిర్ధారించుటకు తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా ఆర్డివో స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ రికార్డులు, తూకం యంత్రాలు, అత్యవసర సరుకుల నాణ్యతను సమీక్షించారు. అదేవిధంగా లబ్ధిదారుల ఆధార్ ధృవీకరణ రికార్డులు ,సంతక అంగీకార పత్రాలు కూడా పరిశీలించి, పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను నిర్ధారించారు.ఆర్డిఓ డీలర్లు నిర్ణయించిన సమయాలలో దుకాణాలు నిర్వహించాలని, ఖచ్చితమైన రికార్డులు నిర్వహించాలని, స్టాక్, ధర వివరాలను బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు.అదనంగా, సేవల నాణ్యతను మెరుగుపరచడం, అక్రమాలు నివారించడం, లబ్ధిదారులకు సమయానుసారంగా సరుకులు అందేలా చూడడం గురించి తగిన సూచనలు అందజేశారు.ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం బాధ్యతా పద్ధతిని బలోపేతం చేయడం, అలాగే అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సరుకులు న్యాయంగా, పారదర్శకంగా, సమయానికి చేరేటట్లు చేయడం అని తెలిపారు.

## ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమంలో వాలంటీర్ టీచర్స్ కు ఒకరోజు శిక్షణా కార్యక్రమం

**ఎంపీడీవో సాయి మనోహర్**




**ధర్మవరం,నవంబర్05.అక్షర టైమ్స్ :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమములో భాగంగా వాలంటీర్ టీచర్లకు ఒకరోజు శిక్షణా తరగతులను నిర్వహి ంచడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ అక్షర కేంద్రాల నిర్వహణ, వయోజనులకు బోధించే విధానం గురించి వాలంటీర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా.ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబీ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బందితో పాటు వాలంటీర్ లు తమ పరిధిలోని అభ్యాసకులకు 2026 సం: మార్చి నాటికి ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత గురించి బోధించి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషిచేయాలని తెలిపారు. తదుపరి ఏపీవో సుధాకర్ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బంది వాలంటీర్ ల సహకారంతో ధర్మవరం మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. అనంతరం అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ, ఏ పీ ఓ సుధాకర్,టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, అక్షర ఆంధ్ర వాలంటీర్ లు పాల్గొన్నారు.

## కురుబలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**8న కళ్యాణదుర్గం మంత్రి పర్యటనను అడ్డుకుంటాం**

**కురుబ యువత రాష్ట్ర అధ్యక్షుడు బిల్లే మంజునాథ్**



**అనంతపురం.నవంబర్05.అక్షర టైమ్స్ :** కళ్యాణదుర్గంలో ఈనెల 8వ తేదీన కురుబల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాస విగ్రహావిష్కరణ, జయంతి కార్యక్రమానికి విచ్చేస్తున్న మంత్రి నారా లోకేష్.. ఇచ్చిన హామీలు నెరవేర్చి విగ్రహావిష్కరణ చేయాలని కురుబ యువత రాష్ట్ర అధ్యక్షుడు బిల్లే మంజునాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కుప్పం నియోజకవర్గంలో కనకదాస విగ్రహావిష్కరణ సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కురుబల ఓట్ల కోసం కురుబ కులానికి ఎమ్మెల్సీ, టీటీడీ బోర్డు మెంబర్, గుడికట్ల పూజరులకు గౌరవ వేతనం ఇస్తానని కురుబల సాక్షిగా ప్రమాణం చేస్తూ హామి ఇచ్చారన్నారు. ఆ హామీలు నెరవేర్చిన తరువాత మంత్రి నారా లోకేష్ విగ్రహావిష్కరణ చేస్తే బాగుంటుందన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర కురుబ యువత నాయకులు మంత్రి లోకేష్ను అడ్డుకుంటామని తెలిపారు. ప్రభుత్వం వచ్చి 16 నెలలవుతున్నా ముఖ్యమంత్రి హామీని నెరవేర్చకపోవడం చూస్తే.. కురుబలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు.

# డాక్టర్ కలను ఛిద్రం చేస్తున్న చంద్రబాబు

- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం
- యువజన విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6న కోటి సంతకాల సేకరణ
- హాజరుకానున్న అనంత వెంకటరామిరెడ్డి, బైరెడ్డి సిద్దార్థ రెడ్డి
- విద్యార్థులు, యువత తరలివచ్చి ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం
- యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పిలుపు



**అనంతపురం,నవంబర్05.అక్షర టైమ్స్ :** డాక్టర్ కావాలన్న పేదవాడి కలను చంద్రబాబు ప్రభుత్వం ఛిద్రం చేస్తోందని వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 6వ తేదీన (నేడు) అనంతపురంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి హాజరవుతారని తెలిపారు. యువత, విద్యార్థులు, మేధావులు అందరూ కలిసికట్టుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ రోజు రాష్ట్రంలో 18 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఉంటే అందులో 12 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు చంద్రబాబు పాలనలోనే అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ప్రోత్సహించిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్కు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో పాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందించాలని భావించి వైఎస్ జగన్మోహన్రెడ్డి హయాంలో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలోనే ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లోనూ ఓ వైపు సంక్షేమాన్ని అందిస్తూ మెడికల్ కళాశాల నిర్మాణానికి వైఎస్ జగన్ నడుంబిగించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసలు మెడికల్ కళాశాలల నిర్మాణమే జరగలేదని దుష్ప్రచారం చేశారన్నారు. ఎవరైనా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లు మంజూరు చేయాలని కోరతారని, కానీ చంద్రబాబు మాత్రం వద్దని చెప్పిన ఘనుడని అన్నారు. గత ఎన్నికలకు ముందు ఎక్కడకు వెళ్లినా తనకు 40 ఏళ్ల అనుభవం ఉందని, దేశంలోనే సీనియర్ నేతను.. సంపద సృష్టి ఎలా చేయాలో తెలిసని చంద్రబాబు ప్రచారం చేశారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక సంపద సృష్టి ఏమో గానీ 16 నెలల్లోనే రూ.2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారన్నారు. ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలు కూడా అరకొరగా సాగుతోందన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పూర్తవుతాయని.. కానీ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పీపీపీ పద్ధతిలో చంద్రబాబు తన బినామీలు, అనుచరులకు మెడికల్ కళాశాలలను అప్పనంగా కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అనంతపురంలో గురువారం చేపట్టే కోటి సంతకాల సేకరణలో విద్యార్థులు, యువత తరలివచ్చి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్మోహన్రెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, నగర కార్యదర్శి మైను, యువజన విభాగం నాయకులు హరి, సత్యరెడ్డి పాల్గొన్నారు.

# అనంత అంటే అభివృద్ధి కాదు.. అవినీతిమయం


- పుచ్చుల రాజా, నంగనాచి 9 నెంబర్ల మాజీ ఎమ్మెల్యే ఖబడ్దార్..
- ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి మాట్లాడితే.. నీ అవినీతి చిట్టా విప్పుతాం !
- క్యాడర్ ని నాశనం చేసిన నీవు.. ప్రజాప్రతినిధా ?
- కుల మత రాజకీయాలు చేసేది నీవే..
- టిడిపి నాయకులు నలుబోలు మధు రాయల్



**అనంతపురం,నవంబర్05.అక్షర టైమ్స్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు నలుబోలు మధు రాయల్ ఎద్దేవా చేశారు. బుధవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నలుబోలు మధు రాయల్ మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ లోకల్ కాదంటూ వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. అనంతపురం అసెంబ్లీ నియోజవర్గంలో గెలిచిన వాళ్ళందరూ కూడా నాన్ లోకల్ అని, అందులో ఇద్దరే ఇద్దరు ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ మాత్రమే లోకల్ అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంత.. నీ చుట్టూ ఉన్న వ్యక్తులు ఏ ఒక్కరూ లోకల్ కాదని, ఎక్కడ నుండో వచ్చి ఇక్కడ ఉన్నవారిని శాసించే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. అప్ప.. అప్ప.. అంటూ నీ పక్కన ఉన్న కదిరి నుండి వచ్చిన చింతా సోము రెండుసార్లు నగర అధ్యక్షులుగా ఎన్నికయ్యాడు.. అతనికి ఏమి అర్హత ఉందని ఈ పదవి కట్టబెట్టారని ప్రశ్నించారు. రాయచోటికి చెందిన రాజాసాబ్ రమేష్ గౌడ్.. నీకు ఏం అర్హత ఉందని ఇక్కడ ఉద్యోగాలు, కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇప్పిస్తూ వారి నుండి కమిషన్లు తీసుకోమని నీకు ఎవరు చెప్పారు.. నార్పలకు చెందిన సత్యనారాయణ రెడ్డి నాన్ లోకల్ కాదా.. దామోదర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి వీళ్లంతా కూడా ఎవరో చెప్పాలని ఎమ్మెల్యే అనంతకు సవాల్ విసిరారు. ఎక్కడి నుండో వచ్చి ఇక్కడ రాజకీయాలు చేస్తారా.. మీరా మా ఎమ్మెల్యే దగ్గుబాటి గురించి మాట్లాడేది.. ఎమ్మెల్యే దగ్గుబాటిపై మాట్లాడే అర్హత మీకు ఏమి ఉందని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యేకి హంద్రీనీవా, కృష్ణా జలాలు అంటే ఏంటో కూడా అర్థం తెలియదని పేర్కొన్నారు. హంద్రీనీవాకు 2,300 క్యూసెక్కుల నీరు కాదు వచ్చేది.. 3800 క్యూసెక్కుల నీరు వస్తాయనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంతకు దాదాపు 400 ఎకరాల భూమి అక్రమంగా సంపాదించి కూడబెట్టుకున్నారని ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ తెలిపారన్నారు. రూలింగ్ ప్రభుత్వంలో ఉండి కూడా మేము న్యాయంగా వెళుతున్నా.. వైసిపి నేతలే మమ్మల్ని రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారన్నారు. అప్పట్లో దివాకర్ రెడ్డి పుణ్యమా అని ఎంపీగా గెలుపొందావని, మాజీ ఎమ్మెల్యే అనంత తనకు సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పుకోవడం నీకే చెల్లుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంతకు ఎంపీ పెన్షన్, ఎమ్మెల్యే పెన్షన్ వస్తుంది కదా అది చాలదా.. కూటమి ప్రభుత్వంలో వృద్ధాప్య పింఛన్ ఇస్తే కూడా తీసుకునే విధంగా మాజీ ఎమ్మెల్యే తయారయ్యారన్నారు. అప్పట్లో అనంత వెంకట రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తే.. తనకు ఇవ్వకుంటే పురుగుల ముందు తాగి చస్తానంటూ తండ్రిని బెదిరింపులకు గురిచేసి ఎంపీ టికెట్ దక్కించుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశాల్లో సమస్యల పైన ప్రశ్నించమంటే వైసీపీ కార్పొరేటర్లు ప్రజాపాలన పక్కదారి పట్టించేందుకు కూటమి ప్రభుత్వంలో ఉదయమే వైన్ షాపులు తెరిచి మద్యాన్ని అమ్మకాలు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతోందని కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతారు. మా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పరిశ్రమలు నెలకొల్పి ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అలాంటి వ్యక్తిపై ఇలా దుష్ప్రచారాలు చేయడం తగదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే దగ్గుబాటి దాదాపు 50 వేల రూపాయల వరకు తన సొంత డబ్బు ప్రతిరోజు ఖర్చు చేస్తుంటాడని తెలియజేశారు. ఇలాంటి వ్యక్తిని పట్టుకుని అవినీతి ఆరోపణలు వేయడం తగదన్నారు. బియ్యంలో వాటా ఉందంటారు.. చికెన్ అమ్మకాలలో వాటా ఇవ్వాలని అంటారు. అన్ని వ్యాపారాలు వైసీపీ నాయకులు, రెడ్లే కదా చేసేది.. మరి వారిని ధైర్యంగా ముందుకు వచ్చి తెలియజేయాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు జోగి రాజేంద్ర, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత రైతాంగ పితా మహుడు స్వాతంత్ర సమరయోధుడు పద్మ విభూషణ్ ఆచార్యా రంగ జయంతికి ఉత్సవంలో ఘన నివాళులు

**ఆచార్య రంగ శిష్యుడు చర్లపల్లి వీరయ్య చౌదరి**




**కళ్యాణదుర్గం,నవంబర్05.అక్షర టైమ్స్ :** ప్రపంచ రైతు నేత భారత రైతాంగ పిత భారత స్వాతంత్రసమర యోధుడు భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యులు పద్మ విభూషణ్ ఆచార్య ఎన్జీరంగా జయంతి ఉత్సవం గుంటూరు విజయ వాడ ఒంగోలు పొన్నూరు పట్టణం ఇంకా అనేక ప్రాంతాల్లో జరుగుతుంది. మాచిన్నప్పుడు స్కూళ్ల ల్లో గాంధీజీకి జై నెహ్రూకి జై రంగాకి జై అనిపించే వారు హూ ఈజ్ ప్రైమ్ మినిస్టర్ ఆఫ్టర్ నెహ్రూ అంటే రంగాజీ అనేవారు భారత పార్లమెంట్ లో సుమారు ఆరవై మూడు సంవత్సరాలు సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడిగా సుదీర్ఘంగా ఉండి గిన్నిస్ బుక్ రికార్డ్ సృష్టించినారు రంగాజీ పార్లమెంట్ లో ఉండగా రైతు సోదరులకు తగినంత స్థాయిలో సేవ జరుగుతుంది అని మర్చిపోవడం సాధ్యం కాదు అని అన్ని ప్రభుత్వాలు అనేవి నెహ్రూ సహకార వ్యవసాయం పెడదామంటే వ్యతి రేకించి రైతులకు అండగా నిలుస్తామని స్వతంత్ర పార్టీ స్థాపించి అనేక రాష్ట్రాల్లో గెలిచి ప్రభు త్వాలను స్థాపించి రైతు సోదరులను కాపాడినారు మాజీ దేశ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో డిప్యూటీ లీడర్గా ఉండి పంచాయి తీలకు డైరెక్ట్ నిధులు పెట్టించి నారు శ్రీమతి భారతీ దేవి వివాహమా డినప్పుడు భారత దేశంలో దాత కరువుగా ఉంటే బిడ్డల్ని కంటే. కొంత సమయం పిల్లల కోసం కేటాయించాల్సి వస్తుందని భారతీయు లందరు మన బిడ్డలు గా భావించి సేవ చేద్దామని భారతీ దేవి ఒప్పించి పిల్లల్ని కనకుండా. జీవితాంతం భారత ప్రజలకు సేవ చేసిన ప్రపంచంలో ఏకైక రాజకీయ నాయకుడు ఆచార్య ఎన్జీరంగా గొప్ప వ్యక్తిత్వంగాల మనిషి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చర్లపల్లి వీరయ్య చౌదరి ఆయన గురించి కొనియాడారు.

# ఘనంగా భోగేశ్వరునికి లక్షదీపారాదన మహోత్సవం




**పామిడి,నవంబర్05.అక్షర టైమ్స్ :** మండల కేంద్రమైన పామిడి పట్టణంలో ప్రసిద్ధి చెందిన పురాతన భోగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం వేలాదిమంది భక్తాదులు పాల్గొని లక్షదీరాధన మహోత్సవంలో దిగ్విజయంగా నిర్వహించారు. దేవాలయ ఆవరణమంతటా అంగరంగ వైభవోపేతంగా లక్ష దీపాల కాంతులతో మెరిసిపోయినది. ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక ప్రాంతం భక్తాదులు విశేషంగా పాల్గొని నిష్టాగరిస్టులై భక్తిశ్రద్ధలతో భోగేశ్వరుని దీపారాధన మహోత్సవ సేవలో నిమగ్నులై దీపాలు వెలిగించారు. ఆలయ ప్రాంతమ ంతాయు శివనామ స్మరణంతో మారు మ్రోగినది. వచ్చిన భక్తాదులందరూ వారు వారి శక్తి మేరకు ముడుపులు సమర్పించుకొని పూజాప్రార్థనలో నిమగ్నమై భజనలు నిర్వహించారు. పురోహితులు రాము చంద్రమౌళి అనిల్ కుమార్ వారు వేకువజామునుంచి భోగేశ్వరునికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ అధ్యక్షులు పిఆర్ కె బాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి, కమిటీసభ్యులు, గ్రామ పెద్దలు, భక్తాదులు పాల్గొని నిమగ్నులై లక్ష దీపారాధన మహోత్సవమును దిగ్విజయముగా నిర్వహించారు.




# పామిడిలో ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం



**పామిడి,నవంబర్05.అక్షర టైమ్స్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం పామిడి పట్టణంలోని అనఘాత్రేయ దత్త పాదుక క్షేత్రంలో వందలాది మంది భక్తులు నిష్టాగరిష్టులై భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంను వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పురోహితుడు అమరేంద్రస్వామి పాతఃకాలంనే దత్తాత్రేయ,అనఘాదేవి, కార్యసిద్ధి ఆంజనేయస్వామి,నవగ్రహాలకు అభిషేకం,అర్చనలు నిర్వహించారు. మహా మంగళహారతి కావించారు.ఈ కార్యక్రమంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమం టిడిపి మండల నాయకులు ఆలయ ప్రధానకార్యదర్శి ఎంహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడినది.



## ఉచిత కంటి శిబిరముల కరపత్రాలు విడుదల

రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగభూషణ



**ధర్మవరం,నవంబర్05.అక్షర టైమ్స్ :** ఈనెల 9వ తేదీ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ, వాటికి సంబంధించిన కరపత్రాలను రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, క్లబ్బు సభ్యులతో కలిసి పట్టణంలోని సాంస్కృతిక మండలి లో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ కంటి శిబిరాలతో పాటు మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్టణ గ్రామీణ ప్రజలలో స్థిరస్థాయిగా మంచి గుర్తింపు పొందింది అని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్ తో పాటు శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లన్న, గోరకాతి పెద్దారెడ్డి, వారి కుమారుడు కోడళ్ళు గోరకాటి ప్రమీలమ్మ గోరకాటి రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. బీపీ, షుగర్ ఉన్నవారు పరీక్షలు చేయించుకుని రావలెనని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి పట్టణాలలో పల్లెలలో శిబిర విజయవంతముకు కృషి చేయాలని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డు రెండు జిరాక్స్ కాపీలు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు , మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.హరినాథ్, వి.శివయ్య ఎం. చంద్రశేఖర్ పెద్దారెడ్డి వై సుదర్శన గుద్ధ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ధర్మవరం బాల బాలికలు ఎంపిక

జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి



**ధర్మవరం,నవంబర్05.అక్షర టైమ్స్ :** రాష్ట్ర స్థాయిలో నవంబర్ 7వ తేదీ నుండి 10 తేదీ వరకు విశాఖపట్నం నగరంలో జరిగే 11 వ ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఇంటర్ జిల్లాపోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్ల నందు బాలికల విభాగంలో ధర్మవరం పట్టణానికి బి.నీఖ్యశ్రీ , యం.యశస్విని, వైష్ణవి, అలేఖ్య, నలుగురు బాలికలు, అలాగే బాలుర విభాగంలో సంజయ్ కుమార్ ఏకంగా ధర్మవరం పట్టణానికి చెందిన 05 మంది మంది బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్టోబర్ 28వ తేదీన అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎంపిక నందు వీరు ప్రతిభా చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారు తెలిపారు.వీరి ఎంపిక పట్ల , జయ చంద్రారెడ్డి తో పాటు ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులు బుధవారం రోజున బయలుదేరి విశాఖపట్నం కి వెళ్లారు.

## ఈనెల 11, 12, 13వ తేదీలలో పట్టణములో నీటి సరఫరా ఉండదు. ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ



**ధర్మవరం,నవంబర్05.అక్షర టైమ్స్ :** పట్టణములో ఈనెల 11వ, 12వ, 13వ తేదీలలో అనగా మూడు రోజులపాటు నీటి సరఫరా ఉండదు అని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి అవసరమగు త్రాగునీటిని పార్నపల్లి డ్యాం తంబాపురం నుండి తిక్క స్వామి నగర వద్ద ఉన్న ఫిల్టర్ రేషన్ ప్లాంటుకు పెద్ద మోటర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతున్నదని వారు తెలిపారు. తంబాపురం వాటర్ వర్క్స్ వద్ద ఉన్న మ్యానిఫర్డ్ చాలా సంవత్సరాలు కావడం వల్ల అది దెబ్బతిని చాలా నీరు వృధాగా పోవుచున్నదని తెలిపారు. దాని స్థానంలో కొత్త ఎమ్మెస్ మ్యానిఫర్డ్ తయారుచేసి బిగించడం కొరకు సుమారు మూడు రోజులు సమయం పడుతుందని తెలిపారు. కావున పట్టణ ప్రజలు గమనించి మునిసిపల్ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని తెలిపారు.

## సీఎల్‌లు, ఓహెచ్‌లను మంజూరు చేయాలి : ఎస్టీయూ



**అనంతపురం,నవంబర్05.అక్షర టైమ్స్ :** డీఎస్సీ 2025 ద్వారా రిక్రూట్ అయి నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారందరికీ తప్పకుండా సీఎల్‌లు, ఓహెచ్‌లను మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి మాట్లాడుతూ.. అక్టోబర్ 3న ఉపాధ్యాయ వృత్తిలో చేరి ఒక నెల పూర్తి అయినప్పటికీ సీఎల్‌లు, ఓహెచ్‌లకు అర్హత లేదని జిల్లాలోని చాలా మండలాలలో, ఉన్నత పాఠశాలల్లో ఇవ్వకపోవడం చాలా అన్యాయమని, ఉద్యోగం వచ్చిందనే సంతోషాన్ని కుటుంబం, పిల్లలతో గడపడానికి నెలకు రావాల్సిన సీఎల్‌లు, ఒహెచ్‌లను లీప్ యాప్‌లో పొందుపరచకపోవడం అన్యాయమని, దాని సాకుతో సీఎల్‌లు, ఓహెచ్‌లను ఇవ్వక పోవడాన్ని ఖండిస్తూ తప్పకుండా వారికి రావాల్సిన సీఎల్‌లు, ఓహెచ్‌లను మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గౌరీ నోముల కార్యక్రమంలో పాల్గొన్న చెన్నకేశవ రెడ్డి





**పామిడి,నవంబర్05.అక్షర టైమ్స్ :** పామిడి పట్టణంలో చెన్నకేశవరెడ్డి వీరాభిమాని నాగేష్ యాదవ్ గృహంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని గౌరీ నోముల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వైయస్సార్సీపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెమ్మక చెన్నకేశవరెడ్డి, పామిడి పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి విభూది కాసిం, ధనంజ రెడ్డి, బొట్టు రామచంద్రయ్య, ఆర్టీసీ నాగేంద్ర, నరేష్ నాగేష్ తదితర భక్తాదులు బంధువులు పాల్గొన్నారు.

# కార్తిక పౌర్ణమి శోభ

శివాలయం కుపోటెత్తిన భక్తులు




**పెద్దవడుగూరు,నవంబర్05.అక్షర టైమ్స్ :** కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన పెద్దవడుగూరు పేట శివాలయం ఆవరణంలో భక్తులతో కిటకిటలాడుతున్నాయి.ఆలయం కు చేరుకున్న భక్తులు కార్తిక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు.ఆలయ ప్రాంగణాలన్నీ శివనామస్మరణతో, 'హర హర మహాదేవ శంభో శంకర' నినాదాలతో మార్మోగిపోతున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయం ఆవరణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆలయాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

# విద్యుత్ షాక్ తో గొర్రె మృతి

**రొళ్ళ,నవంబర్05.అక్షర టైమ్స్ :** మండల కేంద్రంలో బుధవారం విద్యుత్ షాక్ తో గొర్రె మృతి చెందినది. మండలంలోని గిడ్డ బొమ్మనహళ్లి గొల్ల హట్టి కాంతరాజుకు చెందిన గొర్రె విద్యుత్ షాక్ గురి అయి మృతి చెందినట్లు బాధృతుడు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మేజర్ పంచాయతీకి చెందిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పాఠశాల మైదానంలోని చెరువుకు అనుకొని, చెరువుకు ఆనుకొని విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ ర్ ను విద్యుత్ శాఖ వారు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ట్రాన్స్ఫార్మర్ కు ఏర్పాటుచేసిన న్యూట్రల్ న్యూట్రల్ వైరుకు అటువైపు వెళ్ళిన గొర్రె మేతమేస్తూ విద్యుత్ షాక్ కు గురి అయి అక్కడే మృతి చెందినట్లు బాధితుడు కాంత రాజు తెలిపాడు. కాంత రాజు మాట్లాడుతూ గొర్రెలతోనే మన కుటుంబ పోషణ ఆధారపడి ఉందని గొర్రె మృతి చెందడంతో తనకు 10 వేలు రూపాయల వరకు నష్టం వాటినట్లు బాధితుడు కాంత రాజు ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే పాఠశాల మైదానంలో విద్యార్థులు నిత్యం ట్రాన్స్ఫార్మ ర్ పక్కనే సంచరిస్తూ, మైదానంలో ఆటలు ఆడుకుంటూ ఉంటారు అని మండల ప్రజలు అంటున్నారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ శాఖ వారు దానికి భద్రత లేకుండా వదిలేయడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. విద్యుత్ శాఖ వారు ఇకనైనా స్పందించి ప్రమాదాలకు నిలయంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అంటున్నారు.

# నోటి క్యాన్సర్ హెచ్చరికలు



ప్రపంచవ్యాప్తంగా నోటి క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. నోరు, పెదవులు, నాలుక, గొంతు భాగాల్లో నోటి క్యాన్సర్ ప్రభావం చూపుతుంది. ఏటా వేలాది మంది ఉసురు తీస్తున్నది. తొలి దశలో వ్యాధిని గుర్తించడమే చికిత్సకు, రోగి త్వరగా కోలుకోవడానికి కీలకంగా నిలుస్తుంది. లక్షణాలు గుర్తించకపోతే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యమైపోతుంది. కాబట్టి, నోటి క్యాన్సర్ ముప్పు తగ్గించుకోవడానికి కొన్ని హెచ్చరికలు కనిపిస్తాయి. వాటిని నిర్లక్ష్యం చేయకూడదు.

**నోట్లో పుండ్లు :** నోట్లో ఏర్పడిన పుండ్లు రెండు వారాల్లోగా తగ్గకపోతే అనుమానించాల్సిందే. అయితే, కొన్నిసార్లు పుండ్లు త్వరగా తగ్గిపోయినప్పటికీ, క్యాన్సర్ మాత్రం అలాగే ఉండిపోతుంది. ఈ పుండ్లు పెదవులు, చిగుళ్లు, బుగ్గల లోపలి భాగంలో కనిపిస్తాయి. వీటినుంచి రక్తం కారొచ్చు. లేదంటే ఇబ్బందికరంగా అనిపించవచ్చు. దంత వైద్యుణ్ని కలిసి పరీక్ష చేయించుకోవడం వ్యాధిని తొలిదశలో గుర్తించడానికి వీలు కనిపిస్తుంది.

**మొద్దుబారడం, నొప్పి :** నోట్లో ఎడతెగకుండా నొప్పి, మొద్దుబారినట్టు ఉండటం, నోరు, గొంతు, పెదవుల భాగాల్లో మంటగా అనిపించడం నోటి క్యాన్సర్‌కు సంకేతం కావొచ్చు. వీటిని సాధారణంగా దంత సమస్యలుగానో, నరాల సమస్యలుగానో పొరబడుతుంటారు.

**మింగడంలో ఇబ్బంది :** మింగడం, నమలడం, నాలుక, దవడ కదపడంలో ఇబ్బందిగా ఉంటే తేలిగ్గా తీసుకోకూడదు. ఇది నోటి క్యాన్సర్ తొలిదశ సంకేతం కావొచ్చు. గొంతులో గడ్డలా అనిపిస్తుంది. దీంతో ఆహారం లోపలికి వెళ్లడం ఇబ్బందిగా ఉంటుంది. యాసిడ్ రిఫ్లక్స్, ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల కూడా ఇలా జరుగుతుంది. కానీ, ఎక్కువ రోజులు సమస్య కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు.

**నోటి దుర్వాసన :** నోటి దుర్వాసనను చాలామంది మామూలు విషయంగా భావిస్తారు. అయితే, ఇది ఎక్కువ కాలంపాటు కొనసాగితే జాగ్రత్త వహించాలి. నోటి దుర్వాసన నోటి క్యాన్సర్‌కు తొలిదశ సంకేతం కూడా అవ్వొచ్చు.

**గడ్డలు, వాపులు :** నోరు, మెడ, దవడల్లో గడ్డలు, మందపాటి ప్యాచెస్, వాపు లాంటివాటిని అంతగా పట్టించుకోరు. తెలుపు, ఎరుపు ప్యాచ్‌ల రూపంలో నోటి క్యాన్సర్ లక్షణాలు బయల్పడతాయి. గడ్డల రూపంలోనూ ఉంటాయి. కాబట్టి, క్రమం తప్పకుండా నిపుణులను సంప్రదిస్తే నోటి క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించవచ్చు.

**తగ్గించుకోవడం ఎలా :** ఒక లక్ష మందిలో 11 మందికి వారి జీవితకాలంలో నోటి క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పు ఉంటుంది. పురుషుల్లో ఈ రిస్క్ ఎక్కువ. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి.

**ధూమపానం:** పొగాకు ఏ రూపంలో తీసుకున్నా నోటి క్యాన్సర్ రావొచ్చు. కాబట్టి, పొగతాగడం, జర్దాలాంటివి తినడం పూర్తిగా మానేయాలి.

**మద్యపానం:** నోటి క్యాన్సర్ సహా అన్ని రకాల క్యాన్సర్లు ఆల్కహాల్ సేవనం ద్వారా వస్తాయి. కాబట్టి పరిమితికి మించిన మద్యపానం మంచిది కాదు.

పెదవులకు సన్‌బ్లాక్: సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల (యూవీ రేస్) బారినుంచి కాపాడుకునేందుకు పెదవులకు సన్‌బ్లాక్ అప్లయి చేయడం ద్వారా నోటి క్యాన్సర్ ముప్పు తగ్గించుకోవచ్చు.

**హెచ్‌పీవీ నుంచి రక్షణ:** హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) కూడా నోటి క్యాన్సర్‌కు ఓ కారణం. టీకాలు, ఇతర జాగ్రత్తల ద్వారా హెచ్‌పీవీ బారినపడకుండా చూసుకోవాలి.

**ఆరోగ్యమే మహాభాగ్యం :** క్రమం తప్పకుండా దంతాల పరీక్ష చేయించుకోవాలి. దంత వైద్యులు నోటి క్యాన్సర్ తొలిదశ సంకేతాలను గుర్తించగలుగుతారు. తొలిదశలో గుర్తించడమే చికిత్సలో కీలకం. కాబట్టి, లక్షణాలను గమనించిన వెంటనే వైద్య సహాయం పొందాలి. తరచుగా స్క్రీనింగ్ చేయించుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలి. నోటి ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలి. పండ్లు, కూరగాయలను భోజనంలో చేర్చుకోవాలి.

## పాలకూర జ్యూస్‌ను తాగుతున్నారా..? అయితే ఈ జాగ్రత్తలను పాటించాల్సిందే..!



పాలకూర మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. పాలకూరతో చేసే వంటలను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. దీంతో అనేక కూరలు, ఇతర వంటకాలను చేయవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే పాలకూరను తరచూ తినాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. పాలకూరలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని పోషకాలకు నెలవుగా అభివర్ణిస్తుంటారు. పాలకూరను రోజూ తినడం కన్నా జ్యూస్ చేసి తాగితే మేలు అని చాలా మంది భావిస్తుంటారు. ఉదయం పరగడుపునే దీని జ్యూస్‌ను తాగుతుంటారు కూడా. అయితే పాలకూర జ్యూస్‌ను రోజూ తాగే వారు కొన్ని జాగ్రత్తలను తప్పక పాటించాలని, లేకపోతే లాభం కలగకపోగా నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆ జాగ్రత్తలు ఏమిటంటే..

### రోజుకు ఎంత తాగాలి..?

పాలకూర జ్యూస్‌ను రోజుకు 120 నుంచి 240 ఎంఎల్ మోతాదులోనే తాగాలని, అంతకు మించి తాగకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలకూర జ్యూస్‌ను వారంలో 3 లేదా 4 సార్లు తాగితే చాలు, రోజూ తాగాల్సిన పనిలేదని వారు అంటున్నారు. కేవలం పాలకూర జ్యూస్‌ను మాత్రమే కాకుండా దాంతోపాటు ఇతర పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకుంటే సమతుల ఆహారం లభిస్తుందని వారు అంటున్నారు. అయితే పాలకూర జ్యూస్‌ను ఎప్పుడూ ఒక పోషక పదార్థంగా భావించాలి తప్ప తినే ఆహారానికి బదులుగా కేవలం ఈ జ్యూస్‌ను మాత్రమే తాగి ఉండకూడదని అంటున్నారు. ఇతర ఆహారాలను కూడా తినాలని వారు సూచిస్తున్నారు.

### విటమిన్ సి అందేలా..

పాలకూర జ్యూస్‌తోపాటు విటమిన్ సి లభించేలా చూసుకోవాలి. దీంతో పాలకూరలో ఉండే ఐరన్‌ను శరీరం ఎక్కువగా శోషించుకుంటుంది. అందుకు గాను పాలకూర జ్యూస్‌లో కొద్దిగా నిమ్మ లేదా నారింజ రసం కలిపి తాగాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ సమృద్ధిగా లభించి రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. పాలకూర జ్యూస్‌ను నేరుగా తాగితే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది. కనుక అందులో కొద్దిగా ఏదైనా ఇతర పండ్ల రసం లేదా నీరు కలిపి తాగితే మంచిది. పాలకూర జ్యూస్‌ను తాగడం కొత్తగా మొదలు పెట్టేవారు ముందు చిన్న మొత్తంలో తాగడం మంచిది. తరువాత ఎక్కువ పరిమాణం పెంచవచ్చు. లేదంటే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది.

### వీరు తాగకూడదు..

కిడ్నీ స్టోన్లు ఉన్నవారు లేదా మూత్రాశయం, కిడ్నీ సమస్యలు ఉన్నవారు పాలకూర జ్యూస్‌ను తాగకూడదు, పాలకూరను కూడా తినకూడదు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు కూడా ఈ జ్యూస్‌ను తాగకూడదు. కొందరికి ఫుడ్ అలర్జీలు ఉంటాయి. అలాంటి వారు డాక్టర్ సూచన మేరకు పాలకూర జ్యూస్‌ను తాగాల్సి ఉంటుంది. పాలకూర జ్యూస్‌ను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, క్యాన్సర్ కణాల పెరుగుదల ఆగిపోతుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

## క్యాబేజీ మామిడికాయ పచ్చడి



### కావలసిన పదార్థాలు

**క్యాబేజీ తురుము:** కప్పు
**మామిడి తురుము:** రెండు మూడు టేబుల్ స్పూన్లు
**నూనె:** మూడు టీస్పూన్లు
**ఆవాలు:** టీస్పూను
**ధనియాలు:** టీస్పూను
**మెంతులు:** అర టీస్పూను
ఎండు మిరపకాయలు: రెండు
**ఇంగువ:** చిటికెడు
**పసుపు:** చిటికెడు
**కొత్తిమీర:** నాలుగు రెబ్బలు
**పచ్చిమిరపకాయలు:** రెండు (ఇష్టాన్ని బట్టి)
**ఉప్పు:** తగినంత

### తయారీ విధానం

కాస్త మీడియం సైజు క్యాబేజీ ముక్కను తీసుకుని ఒక కప్పు అయ్యేంత తురిమి పక్కకు పెట్టుకోవాలి. అలాగే పచ్చి మామిడి ముక్కను తీసుకుని రెండు మూడు స్పూన్ల తురుముగా చేసుకొని పక్కకు పెట్టాలి. పొయ్యి మీద బాణలి పెట్టి అందులో ఆవాలు, ధనియాలు, మెంతులు, ఎండు మిరపకాయలు వేసి వేగాక కాస్త ఇంగువ కూడా జోడించి దినుసులన్నిటినీ ఒక ప్లేట్‌లోకి తీసి ఆరబెట్టాలి. తర్వాత అదే నూనెలో ఇందాక పక్కన ఉంచిన క్యాబేజీ, మామిడి తురుమును వేసి, ఉప్పు, పసుపు కూడా జోడించి కాస్త మగ్గనిచ్చి పొయ్యి ఆపేయాలి. ఈ లోపు ఇందాక చేసి పెట్టుకున్న పోపుని మిక్సీలో వేసి కాస్త బరకగా పొడిబట్టి, ఈ తురుములో వేయాలి. కావాలనుకుంటే పచ్చిమిరపకాయ ముక్కలు కూడా కలిపి, చివర్లో తరిగిన కొత్తిమీరను చల్లుకుంటే ఎండకాలపు ప్రత్యేకమైన మామిడి, క్యాబేజీ పచ్చడిని పుల్లపుల్లగా లాగించేయొచ్చు!

